# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.13.08.2025.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన రాష్ట్ర డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్., గారు.

స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ది.**15.08.2024** తేదిన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగబోతున్న స్వాతంత్ర వేడుకల భద్రత ఏర్పాట్లను గురించి ఈ రోజు ది.**13.08.2025** తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.గారు, పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.యస్ గారు ఇతర పోలీసు అధికారులతో కలిసి ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం నందు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు తగు సూచనలు మరియు సలహాలను అందించారు. అనంతరం పోలీస్ పరేడ్ ను పర్యవేక్షించి అధికారులకు తగు సూచనలును జారీచేయడం జరిగినది.

ఈ సందర్భంగా రాష్ట్ర డి.జి.పి.గారు మాట్లాడుతూ... స్వాతంత్ర వేడుకలలో పాల్గొనడానికి వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు మరియు ప్రజలు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కు వస్తారు కనుక స్టేడియం నందు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాటు మరియు స్టేడియం పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులుకు తగు సూచనలు సలహాలను అందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.గారితో పాటు, ఏ.డి.జి. శ్రీ మధుసూదన రెడ్డి ఐ.పి.ఎస్.గారు, పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, ఐ.జి. శ్రీమతి బి.రాజ కుమారి ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, శ్రీ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు మరియు జిల్లా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

★★★